

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 290 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 17, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్






# గురుకులాలను గాలికి వదిలేశారు








విద్యార్థుల ఆర్తనాధాలను పట్టించుకోని ప్రభుత్వం

గురుకులాలను ఆగం పట్టిస్తున్న అధికారులు

గురుకులాల సెక్రటరీల వల్లనేతీవ్ర అంతరాయాలు సంభవిస్తున్నాయి

గురుకులాలకు మేలు చేయాలేని ప్రభుత్వం

నిధుల కేటాయింపుల్లో నిర్లక్ష్యం విద్యా రుపకల్పనలో వ్యతిరేకం

గురుకులాల మనుగడను దెబ్బ కొడుతున్న పెద్ద మనుషులు ఎవరు

సోయిలేని ప్రజాప్రతినిధుల నోట గురుకులాల మాటే లేదు

గురుకులాల బలోపేతానికి దోహదపడేది ఉందా లేదా..

ఫుడ్ పాయిజన్స్ ఏర్పడి ప్రాణాలు కోల్పోతున్న విద్యార్థులు

అవినీతి కూపంలో గురుకులాల హాస్టల్స్

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో గురుకుల విద్యా వ్యవస్థలు అస్తవ్యస్తంగా కొనసాగడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ గురుకులాలను పాలిస్తున్న అధికారుల అసమర్థత పాలన వల్లే నిర్వీర్యమైన స్థితికి దిగజారిపోతున్నాయని డాక్టర్ బరిగెల శివ తీవ్రంగా హెచ్చరించారు.గతంలో గురుకుల పాఠశాలలో గురుకుల కళాశాలలో సీటు పొందుకోవాలంటే ప్రైవేట్ కార్పొరేట్ స్థాయి విద్యా వ్యవస్థలకు లేని పోటీ తత్వం ఉండేదన్నారు.ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థను ఒక్కసారిగా తన వైపు తిప్పుకున్న గురుకులాలు ఎవరెస్టు శిఖరంలా ఎదిగాయన్నారు.నిరుపేద విద్యార్థులైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులు గురుకులల్లో చదువుకుంటుండగా గురుకులాల విద్య వ్యవస్థకు సరైన నిధులు కేటాయిస్తూ పేద విద్యార్థుల విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వాలు గురుకులాల సెక్రటరీల రూపంలో పతనం చేస్తుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో సివిల్ సప్లై కమిషనర్ ఐపీఎస్ అధికారి డిఎస్,చౌహాన్ కొనసాగుతుండగా ఆర్టీసీ ఎండి ఐపీఎస్ సజ్జనార్ కొనసాగుతూ

- మిగతా 2లో..



## రజక వృత్తిదారుల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికీ తీసుకెళ్లి పరిష్కరిస్తాం

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

మారుతున్న కాలానికి అనుగుణంగా కుల వృత్తులు మారాలి. మంత్రి పొన్నం ప్రభాకర్. వృత్తి చేసుకునే వారికి ప్రతి నియోజకవర్గానికి ఒక అధునాతన మోడర్న్ దోభిఘాట్ నిర్మించడానికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నాం.. ఎలాంటి ఆటంకాలు లేకుండా రజక వృత్తదారులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. సచివాలయంలోని ఛాంబర్ లో షాద్ నగర్ ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో రజక వృత్తిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.



## ప్రజలను పట్టి పీడిస్తున్న భూ హారతి


లంచం కోసం రెవెన్యూ అధికారుల వేధింపులకు భార్యా పిల్లలతో సహా ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నం

5



## ముఖ్యమంత్రి రేవంత్ దాత్రుత్వం

రెండు కాళ్లు కోల్పోయిన విద్యార్థికి కొత్త ఆశలు



2



## డోలిలో మోసుకెళ్తుండగానే నడిరోడ్డుపైనే ప్రసవం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంబులెన్స్ మార్గం లేకపోవడంతో గర్భిణీ కష్టాలు



## 25న బతుకమ్మకుంటలో బతుకమ్మ ఉత్సవాలు

ఉత్సవాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఏర్పాట్లను పరిశీలించిన నేతలు, ఉన్నతాధికారులు

సర్వాంగ సుందరంగా రూపుదిదుకుంటున్న బతుకమ్మకుంట

3



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా సామాన్యుడి ఆయుధంగా
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE


# గురుకులాలను "గాలికి" వదిలేశారు

మొదటి పేజీ తరువాయి

ఆయా శాఖల బలోపేతానికి ఏ రీతిగానైతే కృషి చేస్తున్నారో తెలంగాణ గురుకులాలను మాజీ సెక్రటరీ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విశ్రాంత ఐపిఎస్ తప్పుకున్నాక గురుకులాల పరిస్థితి దినదిన గండంగా కొనసాగుతుండడం వేదనతో కూడిన విషయమన్నారు.ప్రపంచ స్థాయి విద్యను అందిపుచ్చుకున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధిని తట్టుకోలేని ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు గురుకులాల నిర్వీర్యంపై,పలుమార్లు ప్రభుత్వాలపై ఒత్తిడీలు తీసుకొచ్చిన సందర్భాలు ఎన్నో కలవన్నారు.ఒకవైపు విద్యార్థిని విద్యార్థులకు ఫుడ్ పాయిజన్స్ అవుతూ ప్రాణాలు పోతున్నప్పటికిని అధికారుల పర్యవేక్షణ అధికారుల పరిరక్షణ ఏమాత్రం సబబుగా లేదని తీవ్రంగా విమర్శించారు.పేద విద్యార్థులంటే అధికారులకు ఎందుకు ఇంత చిన్న చూపో, నామూషో తెలియదు గాని ప్రభుత్వానికి తెలియకుండానే గురుకులాలను నియంత్రింప చేస్తూ అణిచివేస్తున్నారు.అరకొరా వసతులతో ఆగమవుతున్న గురుకులాలను ఇటు ప్రభుత్వం అటు అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.కడుపేద విద్యార్థులు చదువు అంటేనే విరక్తి కలిగేలా గురుకులాలను తయారు చేస్తున్నరన్నారన్నారు నిస్వార్థమైన సెక్రెటరీ నియమించడంలో పూర్తిగా విఫలమైన తెలంగాణ ప్రభుత్వం గురుకులాల పతన వ్యవస్థను ఆశిస్తున్నట్లుగా భావించాల్సి వస్తుందన్నారు.గురుకులాలకు ఐపీఎస్ ఆఫీసర్ ఉంటే ఎంత అద్భుతంగా కొనసాగుతుందో గత ఐదు సంవత్సరాలుగా గురుకులాల విద్యా వ్యవస్థ అగ్రవర్ణాల చేతిలో చిక్కుకొని ఆగం అయిపోతుందన్నారు.బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థుల సామాజిక వర్గానికి చెందిన ఐపిఎస్ ఆఫీసర్ ను గురుకులాల సెక్రటరీగా నియమించి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.ఒకవైపు విద్య హక్కులు కఠినతరం అవుతుండగా మరోవైపు గురుకుల విద్యార్థులు చదువుకుంటున్న విద్య ఆగమవుతుందన్నారు.ఉన్నత విద్యను ఉన్నత లక్ష్యాలను చేరుకొని స్థిరపడాలనుకునే గురుకుల విద్యార్థుల తల్లిదండ్రులకు తీవ్రమైన నిరాశను మిగిలిస్తున్నారన్నారు. గతంలో గురుకులాల సీట్ల కోసం విపరీతమైన పోటీ తత్వం ఉండేదని గుర్తుకు చేస్తూ నేటి గురుకులాల్లో సీట్లు పొందుకోవడానికి తీవ్రమైన నిరాశ శక్తితో తల్లిదండ్రులు ఉంటుండడం గురుకుల విద్యార్థుల విద్యా పరిస్థితిలు చూస్తూ దిగ్భ్రాంతికి లోనవుతున్నారన్నారు.గురుకులాలు గందరగోళానికి గురైపోయి అవినీతిమయమై పోతుండడాన్ని ఇటు ప్రభుత్వము అధికారులు పట్టించుకోలేకపోతున్నారన్నారు.అద్దె భవనాలతో పొద్దుగాడుతున్నారే తప్ప సొంత భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి వదిలేసారన్నారు.చాలా చోట్ల గురుకులాలు మూతబడడానికి కారణం అద్దె భవనాలేన్నారు.శిథిలావస్థలో కూరుకుపోయిన భవనాలలో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని చదువుకుంటున్నారన్నారు.గురుకులాల సెక్రటరీలు ఏం చేస్తున్నారో తెలియదు గానీ అధికారుల పట్టింపు ఉంటే గురుకులాల పరిస్థితి ఇలాగేనా ఉండేది అంటూ గుర్తుకు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గురుకులాలలో అధికారుల పర్యవేక్షణ లేక ఫుడ్ ఇన్స్పెక్టర్ ల పర్యవేక్షణ లేక విద్యార్థిని విద్యార్థులు నాసిరకమైన భోజనాలను తింటూ తీవ్రమైన అనారోగ్యాల పాలవుతూ ఫుడ్ పాయిజన్స్ తో మధ్యంతరంగా జీవితాలు చాలిస్తున్నారు.డబ్బులు పెట్టి చదివించుకునే స్తోమత లేక లక్షల కొద్ది నిరుపేద కుటుంబాలు గురుకులాల విద్యా వ్యవస్థలపై ఆధారపడి పిల్లల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఎంతగానో పట్టుదలతో ఉన్నారన్నారు.మూడంకెల సంఖ్యలో ప్రాణాలు పోతున్న అధికారులకు చలనం రాకపోవడం ప్రభుత్వ ఉన్నత అధికారులుగా ఎవరి కోసం పని చేస్తున్నారో ఎందుకు పనిచేస్తున్నారు అధికార విశ్వాసాన్ని ప్రశ్నించుకోవాలన్నారు.ఒకప్పుడు ప్రపంచ స్థాయి విద్యాసంస్థలతో పోటీపడిన గురుకులాలు ప్రస్తుతం డీలా పడ్డాయన్నారు.శిథిలావస్థలో చేరువై తుప్పు పడిపోతున్న భవనాలను ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు కాస్తయినా పట్టించుకోలేకపోతున్నారన్నారు.గురుకులాల భవిష్యత్తును అంధకారంలోనికి నెట్టి వేయడం కోసమే అందరు కలిసి ఆత్రుత పడుతున్నట్లుగా బలం చేకూర్చబడుతుందన్నారు.రక్షణ లేమిలో నడుస్తున్న గురుకులాలను రక్షించాల్సిన బాధ్యత ఎవరిది అంటూ నిలదీశారు.గురుకులాలను సమూలంగా నిర్వీర్యం చేసేందుకే ప్రభుత్వం ప్రయత్నాలు కొనసాగిస్తుందా అనే రీతిలో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రంగా విమర్శలు గుప్పిస్తున్నారన్నారు.అధికారుల ఉలుకు లేదు పలుకు లేదు విద్యార్థుల భవిష్యత్తుకు దిక్కులేని విధంగా గురుకులాలు కొనసాగుతున్నాయని మండిపడ్డారు.పాలకుల తీర్పు అధికారుల పరిపాలనలకు పొంతన లేకుండా పోతుందని చెప్పేదొకటి చేసేదొకటి రాజకీయ కక్షల మధ్య రగిలిపోతున్న గురుకులాలను రక్షించండి బాబోయ్ అంటూ అధికారులకు ప్రభుత్వాలకు గుర్తు చేశారు.అందరూ సమర్థవంతమైన అధికారులైయితే గురుకులాలు ఈ దీనమైన పరిస్థితికి ఎందుకు చేరువయ్యాయో సమాధానం చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ,అధికారులపై పెచ్చుగా ఉందన్నారు.ఉద్యోగ పోటీ తత్వంలో విద్యా పోటీ తత్వంలో సాటిలేని ప్రదర్శనను కనపరచిన గురుకులాలను పొట్టణ పెట్టుకోవాలనే దుర్మార్గమైన ఆలోచన కలిగిన మూరు?లు ఎవరు అంటూ నిలదీశారు.విద్య చరిత్ర రాతలను తిరగరాసిన గురుకులాలు ఎంత వేగంగా ఐతే అభివృద్ధి చెందాయో అంతే వేగంగా దిగజారిపోతున్నాయని బాధ వ్యక్తం చేశారు.గురుకులాల నిర్వీర్యానికి అధికారుల తీరే ప్రధాన కారణమని తప్పుపట్టారు.గురుకులాల పర్యవేక్షణ పూర్తిగా కనుమరుగవ్వడంతో అవినీతికి హద్దులు లేకుండా పోతుందన్నారు.గురుకులాలను కాపాడుకోలేకపోతే ప్రభుత్వ పథనం మొట్టమొదట ప్రారంభమయ్యేది అక్కడ నుండేనన్నారు.అన్ని అర్హతలు ఉండి ఉన్నత విద్య లక్ష్యాలను చేరుకోలేకుండా మధ్యలోనే విద్యను ఆపేసే స్థితికి గురుకులాలను చేరుస్తుండడం తీవ్రంగా పరిగణించాలన్నారు.లక్షల కొద్ది ఫీజులు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలకు ఎక్కడలేని రాయితీలు ఇస్తున్న ప్రభుత్వాలు నిరుపేద విద్యార్థులు చదువుకుంటున్న గురుకులాలను బలోపేతం చేయడానికి నిధులు మంజూరు చేయకపోవడం తీవ్రమైన నిరాశను మిగిలిస్తుందన్నారు.తెలంగాణ భవిష్యత్తును నిర్మించే మేధావులలో కేవలం గురుకులాల్లోనే 90 శాతం కలరన్నారు అధికార ఆధిపత్యమో రాజకీయ కక్ష సాధింపో తెలియదు గాని పాపమెరుగని పసిబిడ్డలను విద్యకు దూరం చేయడం ముమ్మాటికి నేరమన్నారు.గురుకులాలకు మంచి తలపెట్టకుండా పోయిన పరవాలేదు గాని చెడు చేయకండి అంటూ చెప్పుకొచ్చారు.ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పుకునే పెద్దలు ప్రజా పాలనలో ముందు వరుస నిత్యవసరాలలో విద్యాసంస్థల పరంపరగా గురుకులాలే ఉంటాయన్న సంగతిని గుర్తుంచుకోవాలన్నారు.అధికారుల ఆధిపత్యం పరాకాష్టకు చేరిపోయి విద్యావ్యవస్థ కుంటుపడుతుండడం ఓకేత్తైతే కుల వ్యవక్షకు గురవుతున్న గురుకులాలు పూర్తిగా పతనం అవ్వడానికి పేద విద్యార్థులపై మనసు లేని అధికారులే కారణమన్నారు.గురుకులాలను కాపాడే బాధ్యత తీసుకోవాలనుకుంటున్న ప్రభుత్వం తక్షణమే ఐపీఎస్ అధికారిలాంటి పాలనను తీసుకువచ్చి నిరూపించుకోవాలన్నారు.ఇతర శాఖలపై ఉన్న శ్రద్ధను గురుకులాలపై కనపరిచి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.గురుకులాలే కదా అని నిర్లక్ష్యం వహిస్తే రానున్న రాజకీయ కాలం చాలా ప్రమాదంగా మారగలదన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ దాతృత్వం

### రెండు కాళ్లు కోల్పోయిన విద్యార్థికి కొత్త ఆశలు



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

జీవితం ఇక ముగిసిపోయింది అనే నిస్పృహలో మగ్గిపోయిన వరంగల్ జిల్లా యువకుడు గుండేటి రాహుల్ జీవితానికి, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రోత్సాహం కొత్త వెలుగులు నింపింది. వరంగల్ జిల్లా, దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన రాహుల్ ఐఐటీ సాధించాలి అన్న పట్టుదలతో కోటాలో శిక్షణ పొందుతున్నాడు. 2024 నవంబర్ 2న రైలులో ప్రయాణిస్తున్నప్పుడు గుర్తు తెలియని దుండగులు అతనిపై దాడి చేసి, రైలు నుంచి బయటకు తోసేశారు. ఈ దారుణ ఘటనలో రాహుల్ తన రెండు కాళ్లను కోల్పోయాడు.

**ముఖ్యమంత్రి మానవతా స్పందన..**

ఈ విషయం ముఖ్యమంత్రి దృష్టికి చేరగానే, "రాహుల్ జీవితాన్ని తిరిగి నిలబెట్టాలి" అన్న సంకల్పంతో వెంటనే అధికారులను ఆదేశించారు. రాహుల్‌ను నిమ్స్ ఆసుపత్రిలో చేర్పించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 10 లక్షల రూపాయలకు పైగా వెచ్చించి, ఆధునిక కృత్రిమ కాళ్లను అమర్చే ఏర్పాట్లు చేశారు. కొద్ది వారాల కృషితో రాహుల్ ఇప్పుడు ఒక్కో అడుగు వేస్తూ, నమ్మకంగా నడవడం ప్రారంభించాడు. తనకు తిరిగి నడిచే జీవితం ఇచ్చిన ముఖ్యమంత్రికి రాహుల్ కుటుంబ సభ్యులతో కలిసి జూబ్లీహిల్స్ నివాసంలో ధన్యవాదాలు తెలిపారు. రాహుల్ భుజం తట్టి, "నువ్వు బాగా చదువుకుని భవిష్యత్తులో రాణించాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సహించారు.

# ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్ శిక్షణ

### 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

ప్రభుత్వ విద్యా సంచాలకులు హైదరాబాద్ ఆదేశానుసారం ఈ నెల 17 నుండి 19 వరకు మూడు రోజులపాటు "ఏ బుక్ ఆన్ డిజిటల్ లెర్నింగ్" అనే అంశంపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు తెలిపారు. ఈ శిక్షణలో 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఫిజికల్ సైన్స్, గణిత శాస్త్రం బోధించే స్కూల్ అసిస్టెంట్లు పాల్గొనవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ, స్థానిక సంస్థల, తెలంగాణ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాలలు, కేజీబీవీ పాఠశాలల ఉపాధ్యాయులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు.

శిక్షణ కేంద్రాలు, మండలాల వారీగా విభజన

బిట్స్ ఇంజనీరింగ్ కళాశాల, నర్సంపేట

హాజరయ్యే మండలాలు: రాయపర్తి, సంగం, వర్ధన్నపేట, వరంగల్, ఖిలా వరంగల్, జయముకి ఇంజనీరింగ్ కళాశాల, నర్సంపేట,

**హాజరయ్యే మండలాలు..**

గీసుకొండ, దుగ్గొండి, నర్సంపేట, చెన్నారావుపేట్, నల్లబెల్లి,

ఖానాపూర్, నెక్కొండ, పర్వతగిరి

**ప్రత్యేక సూచనలు..**

ఉపాధ్యాయులు వీలైతే సొంత ల్యాప్‌టాప్ లేదా ట్యాబ్ తెచ్చుకోవాలి. మండలాల వారీగా హాజరు నిర్ధారించుకోవాలని అధికారుల సూచన. డిజిటల్ లెర్నింగ్ ద్వారా ఆధునిక బోధనా పద్ధతులు అలవర్చుకోవడమే శిక్షణ లక్ష్యం.

# సర్టిఫికెట్లు మనమిత్ర నుంచే డౌన్ లోడు చేసుకోవాలి

**అమరావతి, జై భీమ్ న్యూస్**

ప్రజలెవ్వరూ కూడా సర్టిఫికెట్ల కోసం కార్యాలయాల చుట్టూ తిరగకుండా అన్ని సర్టిఫికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారానే డౌన్ లోడు చేసుకునే విధంగా ప్రజలకు తెలియజెప్పాలని ఐటీ, మరియు ఆర్టీజీ శాఖల కార్యదర్శి భాస్కర్ కాటంనేని జిల్లా కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అమలుపై ఆయన ప్రజంటేషన్ ఇచ్చారు. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ అద్భుతమైన సాధనమని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చేయడంలో జిల్లా కలెక్టర్లే కీలకపాత్ర పోషించాలన్నారు. క్యాస్ట్, నేటివిటీ, జనన, మరణ ధృవీకరణ పత్రాలు ఇతరత్రా సర్టిఫికెట్ల కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని, దయచేసి సర్టిఫికెట్ల జారీ కోసం ప్రజలను ప్రభుత్వ కార్యాలయాలకు పిలిపించుకోకండని ఆయన కోరారు. ఇప్పటికీ కూడా చాలా మంది అధికారులు సర్టిఫికెట్ల జారీ కోసం ప్రజలను కార్యాలయాలకు పిలిపించుకుంటున్నారని ఇది సరికాదన్నారు. జిల్లా స్థాయిలో కింది స్థాయి కార్యాలయాల్లో, అధికారులు, సిబ్బందికి ఈ విషయాన్ని స్పష్టంగా చెప్పాలన్నారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లోని మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ యాప్‌లోనే ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్టిఫికెట్ డౌన్ లోడు చేసుకోవచ్చన్నారు.

# స్వచ్ఛాంధ్ర ఓ ఉద్యమం





### జనవరి నుంచి వేస్ట్ అనేదే కన్పించకూడదు
### అర్బన్ సౌకర్యాలతో ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి
### కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మల కలపకు చెట్లు పెంచాలి
### రాష్ట్రంలో 5 సర్క్యులర్ ఎకానమీ పార్కులు
### రెండో రోజు కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలో అమలు చేస్తున్న స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో కొనసాగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రెండో రోజు కలెక్టర్ల సమావేశం జరిగింది. స్వచ్ఛాంధ్ర, సర్కులర్ ఎకానమీ వంటి అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."జనవరి నుంచి వేస్ట్ అనేది ఎక్కడా కనిపించకూడదు. 83 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్ క్లియర్ చేసాం. చెత్తపై పన్ను కూడా రద్దు చేశాం. స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల కోసం కార్పొరేషన్ ద్వారా నిధులిస్తున్నాం. స్వచ్ఛ భారత్ కోసం ఏ జిల్లాలో అయినా పైలట్ ప్రాజెక్టుగా కార్యక్రమాలు చేపడితే అది రాష్ట్రమంతా వర్తింప చేయండి. ఉమ్మడి రాష్ట్రంలోనే సింగపూర్ విధానాలను పరిశీలించి ఉమ్మడి రాష్ట్రంలో స్వచ్ఛతా కార్యక్రమాలు చేపట్టాం. ఆ తర్వాత క్లీన్ అండ్ గ్రీన్ పచ్చదనం పరిశుభ్రం పేరిట కార్యక్రమాలు నిర్వహించాం. స్వచ్ఛత అంటే పరిశుభ్రత పాటించేలా చూడడమే కాదు... ప్రజల ఆలోచనా విధానం కూడా మారేలా చూడాలి. ఇంట్లో చెత్తను రోడ్డు బయట వేయటం కొందరికి అలవాటు. డ్రెయిన్స్ లో చెత్తవేయటం వల్ల అవి అడ్డుపడి నీటి ప్రవాహానికి ఇబ్బంది. ఇలాంటి అలవాట్లకు ప్రజలు దూరం జరిగేలా చూడాలి. ఎలాంటి కార్యక్రమమైనా ప్రజల భాగస్వామ్యం ఉంటే సక్సెస్ అవుతుంది. అందర్నీ గేదర్ చేసి కార్యక్రమాలు నిర్వహిస్తే ఆయా కార్యక్రమాలు సక్సెస్ కావడంతో పాటు... ఒత్తిడి కూడా తగ్గుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే గతంలో హ్యాపీ సండే వంటి కార్యక్రమాలు చేపట్టాం. ప్రజలు ఆ కార్యక్రమాల్లో పాల్గొని తమ టాలెంట్ ను ప్రదర్శించేవారు. ఇక ఒత్తిడి తగ్గించుకునేందుకు లాఫింగ్ సొసైటీల నుంచి షౌటింగ్ సొసైటీలు ఏర్పాటు చేసేంత వరకు వెళ్లారు. జాతరలు వంటివి చేపట్టేది ప్రజల గ్యాదరింగ్ కోసమే. ఆ తరహాలోనే స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలి. స్వచ్ఛతాహీ సేవ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకూ చేపట్టాలి." అని సీఎం చెప్పారు.

చేతి వృత్తులకు చేయూతనివ్వాలి

"ఏటి కొప్పాక, కొండపల్లి బొమ్మలు మన సంస్కృతీ సంప్రదాయం. ఆ బొమ్మలకు అవసరమైన కలప కోసం చెట్లు పెంచడానికి కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. చేతివృత్తులను, కుల వృత్తులను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంటుంది. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించండి. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచనలు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలి. ఎన్ఆర్ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్లు నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాద్దాం. ఇక సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా ముందుగానే పైపులైన్లు పెట్టేలా నిర్మాణం చేపట్టండి. ఏజెన్సీ ప్రాంతాలను రూ-అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయితీలుగా తీర్చిదిద్దండి. రూరల్ ఏరియా అర్బన్ సౌకర్యాలతో ప్రాంతాలను అభివృద్ధి చేయండి. రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు ఉన్నా.. డ్రెయిన్లు సరిగ్గా లేవు. ఇలాంటి చోట్ల మేజిక్ డ్రైన్ల నిర్మాణం చేపట్టాలి. చాలా చోట్ల మరుగుదొడ్లు లేవు. వాటి వాడకం కూడా జరగటం లేదు. పంచాయితీల్లో పిట్స్ ను ఎప్పటికప్పుడు క్లీన్ చేసేలా చూడాలి. అత్యవసర పనులకు నిధులు తక్షణం మంజూరు చేస్తాం." అని చంద్రబాబు స్పష్టం చేశారు.

గ్రీన్ కవర్ పెంచే బాధ్యతను ముందుకొచ్చే కార్పోరేట్లకు అప్పజెప్పండి

"సర్క్యులర్ ఎకానమీ పాలసీలు చేపట్టాం. ఐదు జోన్లలో ఐదు సర్క్యులర్ ఎకానమీ పార్కులు ఏర్పాటు చేస్తాం. సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అనేది సక్రమంగా జరగాలి. ప్రభుత్వ కార్యాలయాలు, ప్రాంగణాలు శుభ్రంగా ఉండేలా కలెక్టర్లు చూసుకోవాలి. నెట్ జీరో, వేస్ట్ టూ వెల్త్ కాన్సెప్టుతో పని చేయాలి. గ్రీన్ కవర్ పెంచడానికి కృషి చేయండి. 2029కి 39 శాతానికి 2047కి 50 శాతానికి గ్రీన్ కవర్ చేరుకోవాలి. కార్పోరేట్ సెక్టార్ ను కూడా గ్రీన్ కవర్ పెంచటంలో ఇన్వాల్వ్ చేయాలి. 10-20 మంది కార్పోరేట్లకు కొంత ప్రాంతం ఇస్తే ఫారెస్టు ఏరియాను అభివృద్ధి చేస్తారు. నగర వనాలు కూడా అభివృద్ధి చేయాలి. కార్తీక మాసాన్ని కూడా సెలెబ్రేట్ చేసుకుందాం. ఎకోటూరిజం మనకు అతిపెద్ద వనరు. విద్యార్థులకు ఇచ్చిన గ్రీన్ పాస్ పోర్టును ప్రమోట్ చేయండి. పట్టణాల్లో స్వచ్ఛత కోసం తీసుకునే చిన్న చిన్న మార్పులే మంచి ప్రభావం చూపిస్తాయి." అని సీఎం చెప్పారు. ఈ సమావేశంలో డెప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, పలువురు మంత్రులు పాల్గొన్నారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా
Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా



# 25న బతుకమ్మకుంటలో బతుకమ్మ ఉత్సవాలు

**ఉత్సవాల్లో పాల్గొననున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**ఏర్పాట్లను పరిశీలించిన నేతలు, ఉన్నతాధికారులు**
**సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్న బతుకమ్మకుంట**

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

బతికే ఉన్నాను అని నిరూపించుకున్న బతుకమ్మ కుంట.. పేరును సార్థకత చేసుకుంటూ ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలకు సిద్ధమౌతోంది. ఈ నెల 25వ తేదీన బతుకమ్మ ఉత్సవాలకు బతుకమ్మ కుంట వేదికౌతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఉత్సవాలకు హాజరౌతున్నారు. అదే రోజు పండగ వాతావరణంలో బతుకమ్మకుంటను నగర ప్రజలకు ముఖ్యమంత్రి అంకితం చేయనున్నారు. బతుకమ్మ కుంట వద్ద ఈ ఉత్సవ ఏర్పాట్లను ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి , నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, మంగళవారం క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్, జీ.హెచ్.ఎం.సీ కమిషనర్ ఆర్.వీ కర్ణన్, జలమండలి ఎం.డీ కె. అశోక్‌రెడ్డి తో పాటు ఇతర అధికారులు పాల్గొని అక్కడి ఏర్పాట్లను వివరించారు. జాతీయ స్థాయిలో బతుకమ్మ కుంటకు గుర్తింపు వచ్చేలా ఇక్కడ బతుకమ్మ ఉత్సవాలు జరగాలని సమీక్ష సమావేశంలో వేం నరేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. బతుకమ్మ కుంట చుట్టూ రాబోతున్న ఆకర్షణలను అడిగి తెలుసుకున్నారు.

**హైడ్రా కృషి అభినందనీయం..**

ఆక్రమణలకు గురై నిర్మాణ వ్యర్థాలతో నిండిపోయి పిచ్చి మొక్కలతో అటువైపు వెళ్లాలంటే కాదు.. కనీసం చూడాలంటే భయపడే విధంగా బతుకమ్మ కుంట మారిపోయింది. కబ్జాల చెర నుంచి విముక్తి చేసి..




సర్వాంగ సుందరంగా బతుకమ్మ కుంటగా తీర్చడంలో హైడ్రా కృషి అభినందనీయం అని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు అన్నారు. కబ్జాల చెర నుంచి విముక్తి చేయడానికి రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ ఎంసీ శాఖలతో సమన్వయం చేసుకుంటూ.. కోర్టుకు వాస్తవాలు వివరించి బతుకమ్మకుంటకు జీవం పోసిన ఘనత హైడ్రాదే అని కొనియాడారు. హైడ్రా కమిషనర్ శ్రీ ఏ.వీ రంగనాథ్ ఇదో యజ్ఞలా చేశారంటూ అభినందించారు. బతుకమ్మ కుంట ఆక్రమణలను తొలగించి.. చెరువుగా అభివృద్ధి చేయాలని తాము కోరగానే ముఖ్యమంత్రి ఈ పని ని హైడ్రాకు అప్పగించారు.

**అందరూ రావాలి.. బతుకమ్మ ఆడాలి..**

బతుకమ్మ కుంట పరిసరాలు ఎంతో ఆహ్లాదంగా ఉన్నాయి. ఇక్కడ ఈ నెల 25న జరగనున్న బతుకమ్మ ఉత్సవాలకు అందరూ రావాలి.. బతుకమ్మ ఆడాలి అని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, వి. హనుమంతరావు కోరారు. నగరంలో మొదటి విడతా చేపట్టిన 6 చెరువులలో బతుకమ్మకుంట ప్రథమంగా సిద్ధమవ్వడం ఎంతో ఆనందంగా ఉందని వి. హనుమంతరావు అన్నారు. ఉత్సవాలకు కూడా ముఖ్యమంత్రి వస్తానని చెప్పడం.. ఎంతో ఆనందంగా ఉందన్నారు. పార్టీలకతీతంగా అందరూ వచ్చి.. నగరంలో మరిన్ని చెరువుల అభివృద్ధికి ప్రోత్సహకంగా ఈ ఉత్సవాలు జరగాలని కోరారు. ఇప్పటికే జాతీయ స్థాయిలో చర్చగా మారిని బతుకమ్మ కుంట అభివృద్ధి .. ఉత్సవాలతో మరోమారు దేశవ్యాప్తంగా మారుమోగాలని కోరారు.

## మాజీ డిజిపి డాక్టర్ బయ్యారపు ప్రసాద్ రావు జయంతి

**సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టేషనరీ వితరణ**



జై భీమ్ న్యూస్ గుంటూరు

తెనాలి మండలం తేల్లప్రోలు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో మంగళవారం సాయంత్రం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కు చివర డీ.జీ.పీ గా పని చేసిన డాక్టర్ బయ్యారపు ప్రసాదరావు 69 వ జయంతి సభ యాక్ట్ ( అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ) ఆధ్వర్యంలో లో జరిగింది. సభకు అధ్యక్షత వహించిన యాక్ట్ చైర్మన్ ఆళ్ళమూడి ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రసాదరావు తేల్లప్రోలు గ్రామంలో జన్మించి ఐపిఎస్ అధికారి గా పని చేసి డీ.జీ.పీ గా ఎదిగారని, ఆయన జన్మించిన గ్రామం లో ఆయన 69 వ జయంతి జరుపుట చాలా సంతోషం మన్నారు. తొలుత ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెనాలి కోర్టు సీనియర్ ఏ.పీ.పీ పరిశపోగు సునీల్ కుమార్ ప్రసాదరావు చిత్ర పటంనకు పూల దండ వేసి నివాళులు అర్పించారు. ముఖ్య అతిథి సునీల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రసాదరావు ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొంది గ్రామానికి మంచి పేరు తేవాలని, క్రీడల మీద కూడా దృష్టి సారించాలని అన్నారు. విద్యార్థులను దేశ రాష్ట్రానికి సంబంధించిన జీ.కే ప్రశ్నలు అడిగారు. విద్యార్థులకు స్వీట్స్, నోట్ బుక్స్, పెన్స్, పెన్సిల్స్, ఏరాజర్స్, సర్నర్స్ ముఖ్య అతిథి సునీల్ కుమార్ చేతుల మీదుగా పంచినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు షేక్ రుక్సానా, టీచర్ టీ.ఎన్.ఎల్ శైలజ, గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. పద్మావతి, సచివాలయం సిబ్బంది టీ.హెచ్ భార్గవి, కనపర్తి అనూష, మాజీ ఎంపీటీసీ వేజెండ్ల ఇశ్రాయేలు, అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గాదెలవర్తి ప్రభాకరరావు, వేజెండ్ల రత్నం, అత్తోట చిట్టిబాబు పాల్గొన్నారు.

## తెలంగాణ విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడండి

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**






హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ ఇతర రాష్ట్రాల్లో చదివిన వారిని సైతం నీట్ కౌన్సిలింగ్లో స్థానికులుగా పరిగణించాలని కోరుతూ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ తో కలిసి సి.ఎస్ రామకృష్ణ రావుని కలిసిన దాస్యం వినయ్ భాస్కర్. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణకు చెందిన కేంద్ర ప్రభుత్వ, బ్యాంకింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఇతర రాష్ట్రాల్లో ఇంటర్మీడియట్ చదవగా... వారిని సైతం స్థానికులుగా గుర్తించాలని వినతి పత్రం అందజేశారు. మెడికల్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపులో నాలుగేళ్ల నిబంధనలో భాగంగా... ఇంటర్మీడియట్ తెలంగాణలో చదివిన వారికే స్థానికత అంశాన్ని సవరించాలని కోరారు. ఉద్యోగులు వారి సర్వీస్ రీత్యా ఇతర రాష్ట్రాల్లో పనిచేస్తున్న నేపథ్యంలో వారి పిల్లల్ని సైతం వివిధ రాష్ట్రాల్లో చదివిస్తారని అన్నారు. నీట్ ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు విషయంలో నాలుగేళ్ల స్థానిక అంశాన్ని ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లల విషయంలో నిబంధనలను సడలించాలని కోరారు. ఈ అభ్యర్థన పై సీఎస్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు ఏ ఆపద వచ్చిన, అన్యాయం ఏది జరిగినా బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్ అండగా ఉంటారని తెలిపారు.

## ఎంపీల ఓట్లను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారు: కౌశిక్ రెడ్డి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ఓట్లను ఆయన బీజేపీకి అమ్ముకున్నారని తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ విషయంలో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయారని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తమ అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డికి 315 ఓట్లు పడ్డాయని ట్వీట్ చేశారని, కానీ వాస్తవానికి ఆయనకు 300 ఓట్లు మాత్రమే వచ్చాయని కౌశిక్ రెడ్డి గుర్తుచేశారు. గల్లంతైన ఆ 15 ఓట్లలో 8 ఓట్లు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలవేనని ఆయన ఆరోపించారు. ఈ ఎనిమిది మంది ఎంపీలు ఎన్డీఏ అభ్యర్థికి ఓటు వేసి, ఆ తర్వాత కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, నితిన్ గడ్కరీలను కలిశారని తెలిపారు. తనకు ముగ్గురు కాంగ్రెస్ ఎంపీలు స్వయంగా ఈ విషయం చెప్పారని ఆయన పేర్కొన్నారు.

## డాక్టర్ రాంప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన గ్రామీణ వైద్యులు



చౌటుప్పల్, జై భీమ్ న్యూస్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ప్రముఖ వైద్యులు సికిలమెట్ల రాంప్రసాద్ మృతి చెందడం చౌటుప్పల్ ప్రాంత ప్రజలకు తీరని లోటని చౌటుప్పల్ మండల విజయ ధన్వంతరీ గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు అలుపెరుగని వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. మంగళవారం రోజు డాక్టర్ రాంప్రసాద్ కుటుంబ సభ్యులను గ్రామీణ వైద్యులు కలిసి వారు చేసిన సేవలను గుర్తు చేశారు. డాక్టర్ రాంప్రసాద్ ఫొటోకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు నలపరాజు లింగయ్య, గంగాపురం సత్యనారాయణ, నిమ్మల యాదగిరి, కొంగరి ప్రసాద్ సాతిరి శ్రీధర్, మైలారం రాజు, పులనగారి రంగయ్య, లింగోటం నర్సింహా, మైలారం ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానం ధర్మకర్తగా మూగా శ్రీనివాస్ ప్రమాణస్వీకారం

వరంగల్ జై భీమ్ న్యూస్

వరంగల్ మహానగరంలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో నూతన ధర్మకర్తగా శ్రీ మూగా శ్రీనివాస్ గారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని దేవాలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి రామల సునీత గారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు కారతి వెంకటేశ్వర్లు, అనంతుల శ్రీనివాస్, ప్రధానార్ధకులు భద్రకాళి శేషు, పర్యవేక్షకులు జి. కాంతికుమార్, హరినాథ్, దేవస్థానం సిబ్బంది, అనేక మంది భక్తులు పాల్గొన్నారు.



## నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





జై భీమ్ న్యూస్ వరంగల్

పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల పురోగతి పై సమీక్షించారు. నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ కళాశాల పూర్తి అయితే పరకాల మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సదుపాయాలు లభిస్తాయని అన్నారు.

## నేడే తెలంగాణ ప్రజా పాలన వేడుకలు

జై భీమ్ న్యూస్ వరంగల్

ఈనెల 16న నిర్వహించనున్న ప్రజాపాలన వేడుకలకు పక్కద్బంది ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం అజాం జాహి గ్రౌండ్స్ లో కొత్త కలెక్టరేట్ (ఐ.డి.ఓ.సి) ప్రక్క నిర్వహించనున్న వేడుకల ఏర్పాట్లను కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విచ్చేసి ఈ నెల 17న ఉదయం 10 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని అన్నారు. ఈ సందర్భంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లు, షామియానా, బారికేడింగ్, తదితర ఏర్పాట్ల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఈ.ఈ జితేందర్ రెడ్డి, ఆర్డీ.వో సత్యపాల్ రెడ్డి, ఎన్పి.డి.సి.ఎల్ ఎస్.ఈ గోపాల్ రెడ్డి, డి.బి.సి.డి.ఓ పుష్పలత, తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య





**జై భీమ్ న్యూస్ తిరుపతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతిలో మహిళా సాధికారతపై పార్లమెంటరీ కమిటీ "పి.ఓ.ఎస్. హెచ్ చట్టం అమలు, 2013" అనే అంశంపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా మరియు సెంట్రల్ బ్యాంక్ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో వరంగల్ ఎం.పీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పోష్ చట్టంపై మహిళలందరూ అవగాహన కలిగి ఉండాలి సూచించారు. పని ప్రదేశాలలో మహిళలు లైంగిక వేధింపులకు గురి కాకుండా అన్ని జిల్లాలో పోష్ చట్టం -2013 ను సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. మహిళలు పని చేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులను అడ్డుకునేందుకు ఈ చట్టం రక్షణ కల్పిస్తుందని అన్నారు. పది మందికి పైగా మహిళలు పని చేసే సంస్థలలో కమిటీ ఏర్పాటు చేయాలనీ సూచించారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి కమిటీ సమావేశం నిర్వహించాలని, ఫిర్యాదులు ఏమైనా ఉంటే విచారణ జరిపి నిందితులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు పని ప్రదేశాలలో ఎక్కువగా లైంగిక వేధింపులు ఎదుర్కొంటున్నారని, పోష్ చట్టం ద్వారా వేధింపులకు గురి చేసే వారికి చట్ట ప్రకారం శిక్ష పడేలా చేయవచ్చని అన్నారు. పని ప్రదేశంలో మహిళలకు భద్రత ఉండటం అనేది చాలా ముఖ్యమని అయితే చాలా మంది స్త్రీలు భయంతో కొన్ని విషయాల్లో వెనకడుగు వేస్తారని తెలిపారు. కానీ వారికి ఆయుధంలా పనిచేసే కొన్ని చట్టాలు ఉన్నాయి. అందులో ఒకటి పోష్ చట్టం-2013 అని తెలిపారు.

## రాష్ట్ర జేపీసీ నేతలను సన్మానించిన టీఎన్జీవోస్



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ టిఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజీబ్ లను నాంపల్లిలోని టీఎన్జీవో కేంద్ర సంఘ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఉద్యోగ సంఘాల జేఏసీ పోరాట ఫలితంగా సాధించుకున్న ఉద్యోగ సంఘాల గుర్తింపు, జీఓ 185 ద్వారా ఉద్యోగ సంఘాల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం, ఉద్యోగుల ఆరోగ్య భద్రత కొరకు ఎంప్లాయ్ హెల్త్ స్కీమ్ ను పటిష్టం చేస్తూ విధి విధానాలను రూపొందించుటకు కమిటీ ఏర్పాటు చేసినందుకు కృషి చేసిన మారం జగదీశ్వర్ మరియు కార్యదర్శి ముజీబులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి మెడికల్ డిపార్ట్మెంట్ లో మినిస్టీరియల్ విభాగం లో పదోన్నతుల కొరకు వినతిపత్రం ఇవ్వగా వారు సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యవర్గ సభ్యుడు లక్ష్మీప్రసాద్ , ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు, నవీన్, రామాంజనేయులు, త్రివేణి, ఫాతిమా, వేణుగోపాల్, రాజు తదితరులు కలిసి అభినందించి సన్మానించారు.

## యువత నేతృత్వంలోని జీవాంధార చౌరవ బాలవికాస భాగస్వామ్యంతో గ్రామీణ వర్గాలకు స్థిరమైన మార్పు



**హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

గ్రేడ్-12 విద్యార్థి అర్ష్ హెూరా నేతృత్వంలో ప్రారంభమైన జీవాంధార చౌరవ గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలోని గ్రామీణ వర్గాల్లో నీరు, ఆర్థిక అక్షరాస్యత, స్థిరమైన వ్యవసాయ పద్ధతులలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోంది. ఐఎస్ఓ ధృవీకరించబడిన అంతర్జాతీయ లాభాపేక్షలేని సంస్థ బాలవికాసా భాగస్వామ్యంతో ఈ యువత ప్రేరేపిత ప్రాజెక్టు గ్రామాల కుటుంబాలకు అధికారాన్ని, అవగాహనను, ఆత్మవిశ్వాసాన్ని అందిస్తోంది. గ్రామీణ కుటుంబాలకు కొత్త దిశ, గృహాలకు మొదటి బ్యాంక్ ఖాతాలు తెరవడం, ఆర్థిక అక్షరాస్యత వర్క్‌షాప్‌లు నిర్వహించడం, స్థానిక భాషలో హ్యాండ్‌బుక్‌లు పంపిణీ చేయడం. బాలవికాసా డికాడ్స్ ల అనుభవాన్ని, జీవాంధార యువత స్ఫూర్తిని కలిపి గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందో ఒక మోడల్‌గా చూపించగలిగారు. ఈ ప్రయాణం నాకు నిలకడ, సమాజనేతృత్వ మార్పు శక్తిని చూపించింది," అని జీవాంధార వ్యవస్థాపకుడు అర్ష్ హెూరా తెలిపారు. "ఆర్ష్ చిన్న వయసులోనే అభిరుచి మరియు ఉద్దేశ్యం కలయికతో ఈ ప్రయత్నాన్ని ముందుకు తీసుకెళ్తున్నాడు. యువత శక్తి, బాలవికాసా నైపుణ్యంతో కలిసినప్పుడు ఆచరణాత్మక, స్థిరమైన పరిష్కారాలు లభిస్తాయి," అని బాలవికాసా ప్రతినిధులు పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ కార్యాలయంలో సమాచార హక్కు బోర్డు నిర్లక్ష్యం!

పారదర్శక పాలనపై నీడలు.. ప్రజల హక్కులు మూలన?



**హన్మకొండ జిల్లా (హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**

ప్రజలకు హక్కుగా దక్కాల్సిన సమాచారం ఎక్కడ?" అని అడిగితే, సమాధానం చెప్పలేని పరిస్థితి మిషన్ భగీరథ కార్యాలయంలో కన్పిస్తోంది. సమాచార హక్కు (ఆర్టీఐ) బోర్డును స్పష్టంగా ప్రదర్శించాల్సిన చోట మూలన పడేయడం, పక్కన పడవేయడం పారదర్శక పాలనపై అనుమానాలు రేకెత్తిస్తోంది.

**చట్టం చెబుతున్నది అధికారులు మరిచినది!**

2005లో అమల్లోకి వచ్చిన సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ ఆక్ట్, 2005) ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం ప్రజలకు సమాచారం అందించే విధంగా:

**ప్రజా సమాచారం అధికారి పేరు, వివరాలు**

**అభ్యర్థన ఇవ్వాల్సిన స్థలం**

సమాధానం అందే గడువు అన్నీ స్పష్టంగా బోర్డుపై రాసి కార్యాలయం ఎదుట కనిపించేలా ఉంచాలి. కానీ మిషన్ భగీరథ కార్యాలయంలో మాత్రం ఆ బోర్డు మూలన పడేసి "అంతే సరిపోతుంది" అన్నట్టుగా అధికారులు వ్యవహరించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

**ప్రజల్లో ఆగ్రహం**

"సమాచారం కోసం వస్తే ఎవరి వద్దకు వెళ్ళాలో అర్థం కావడం లేదు. బోర్డు కనపడకపోవడంతో మమ్మల్ని గదుల గదులు తిరగమంటున్నారు. ఇది చట్ట విరుద్ధం కాదా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

**నిపుణుల ఆవేదన**

పౌరహక్కుల సంఘాలు, న్యాయవాదులు చెబుతున్నారు: "ఆర్టీఐ బోర్డు స్పష్టంగా లేకపోవడం ఒక చట్ట ఉల్లంఘన. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు, ప్రజల హక్కులను నిరాకరించడమే. అధికారులు వెంటనే సరిదిద్దకపోతే హైకోర్టు దాకా వెళ్లే అంశమిది."

**ప్రజల్లో చర్చ**

"నీళ్లు ఇచ్చే మిషన్ సమాచారాన్ని దాచే మిషన్‌గా మారిందా?"

"పారదర్శకతకు బదులుగా గోప్యతా పాలన ఎందుకు?"

RTI బోర్డు లేకుంటే ప్రజల హక్కులు ఎక్కడ?"

## ఈ నెల 17న శాతవాహన డిగ్రీ ఇన్స్టంట్ ఎగ్జామ్

**కరీంనగర్ జిల్లా జై భీమ్**

డిగ్రీ ఆఖరి సంవత్సరంలో ఒక సబ్జెక్టులో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ఇన్స్టంట్ పరీక్షలు ఈ రోజు (17-09-2025) ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో జరుగనున్నట్లు శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి డి.సురేష్ కుమార్ తెలిపారు.

**5వ సెమిస్టర్ పరీక్షలు**

ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు

కేంద్రాలు.. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద డిగ్రీ కళాశాల, కరీంనగర్

**6వ సెమిస్టర్ పరీక్షలు**

మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు

కేంద్రం... శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల కరీంనగర్

విద్యార్థులు తప్పనిసరిగా 30 నిమిషాలు ముందుగానే హాజరు కావాలని అధికారులు సూచించారు.

## నేడే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

**జై భీమ్ న్యూస్ కే.యూ క్యాంపస్**

సెప్టెంబర్ 17 (బుధవారం) "తెలంగాణా ప్రజా పాలన దినోత్సవం" పురస్కరించుకొని, విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణం లో ఉదయం 8.00 గంటలకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం జాతీయ జెండా ఎగురవేస్తారని, ఈ కార్యక్రమానికి బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు హాజరుకావాలని తెలుపుతూ రిజిస్ట్రార్ సర్కులర్ విడుదల చేశారు.

## గంజాయి నిర్మూలనకు ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసిన జిల్లా ఎస్పీ



**భూపాలపల్లి, జై భీమ్ న్యూస్**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఐపీస్ జిల్లాలో గంజాయి సహా నిషేధిత మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం, సాగు విస్తరిస్తున్న పరిస్థితిని పరిగణలోకి తీసుకుని వాటిని అరికట్టేందుకు సమగ్ర వ్యూహరచనతో చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో ప్రతి సర్కిల్ పరిధిలో ఒక్కో ప్రత్యేక బృందాన్ని, అదనంగా భూపాలపల్లి టౌన్ పరిధిలో మరొక బృందాన్ని ఏర్పాటు చేసి, మొత్తం ఐదు ప్రత్యేక బృందాలను నియమించారు. ఈ బృందాలు తమ పరిధిలో గంజాయి వినియోగం జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవడం, సాగు జరుగుతున్న పొలాలను వెలికితీయడం, సరఫరా మార్గాలను అడ్డుకోవడం, వ్యాపార వలయాలను ఛేదించడం, అలాగే వినియోగదారులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటి కీలక బాధ్యతలు నిర్వర్తించనున్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే ఐపిఎస్ మాట్లాడుతూ, "మాదకద్రవ్యాలు సమాజానికి ప్రమాదకరం. ఇవి యువతను, కుటుంబాలను దారి తప్పించి సమాజ శాంతి, భద్రతలకు ముప్పు తెస్తాయి. వాటిని నిర్మూలించడం పోలీసుల ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నాం. ఇందులో ప్రజల సహకారం అత్యంత అవసరం. ఎవరైనా సమాచారం ఇవ్వాలనుకుంటే ఎలాంటి భయం లేకుండా పోలీసులను సంప్రదించవచ్చు. సమాచారం ఇచ్చే వారి గోప్యత పూర్తిగా రక్షించబడుతుంది" అని స్పష్టం చేశారు. అలాగే, జిల్లా వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన కోసం విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాల స్థాయిలో ప్రత్యేక ప్రచారాలు నిర్వహించి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను ప్రజలకు వివరించడం ద్వారా యువతను వాటి బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు కృషి చేయనున్నారని ఎస్పీ తెలిపారు.

## విద్యార్థుల్లో అభ్యసన స్థాయిలు మెరుగ్గా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలిహనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

విద్యార్థుల అభ్యసన స్థాయి తక్కువగా ఉందని, అభ్యసన స్థాయిని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గూడూరు లోని పీఎంశ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. పాఠశాలలోని ఏడు, ఎనిమిది, పదో తరగతులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాన్ని పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులను గణిత సబ్జెక్టుకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రి మిడ్లైన్ టెస్ట్ పరిశీలించారు. విద్యార్థుల ప్రవర్తన రీతి ఎలా ఉంటుందని కలెక్టర్ ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. డ్రగ్స్ సంబంధిత సమస్యలు ఏవైనా ఉన్నాయా అని ఆరా తీశారు. పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తున్నారని ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో మెరుగ్గా ఉండేలా ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలన్నారు. విద్యార్థుల్లో కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగ్గా ఉండాలన్నారు. విద్యార్థుల హాజరు శాతం పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పేరెంట్స్, టీచర్స్ మీటింగ్ నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, ఎంఈఓ శ్రీధర్, తదితరులతోపాటు పాఠశాల ప్రిన్సిపల్ అనితా కుమారి, ఉపాధ్యాయులు ఉన్నారు.



# డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులపై కఠిన చర్యలు

**వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే సుజాత**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, అడిషనల్ డీసీపీ ఆర్. ప్రభాకర్ రావు మరియు ఏసీపీ టీ. సత్యనారాయణ పర్యవేక్షణలో వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక తనిఖీలు చేపట్టబడ్డాయి. ఈ తనిఖీలలో పట్టుబడిన 26 మంది వ్యక్తులను గౌరవ మేజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ఎదుట హాజరు పరచగా, వారిలో సిరిగిరి యూకేష తండ్రి శ్రీను కరీమాబాద్, సముద్రాల రాజు తండ్రి ఎల్లయ్య నర్సంపేట, మంకలి సునీల్ తండ్రి శరబందం లేబర్ కాలనీ, కుమ్మరి రమేష్ తండ్రి ప్రభుదాస్ జక్కలొడ్డి, సముద్రాల వెంకటేష్ తండ్రి ఎలయ్య నమిలిగొండ, జిల్లెలా శ్రీకాంత్ తండ్రి సాంబయ్య పులుకుర్తి, షైక్ అఫ్రోజ్ తండ్రి వలి పాషా కరీంనగర్ లకు 2 రోజుల జైలు శిక్ష విధించి హుజురాబాద్ సబ్‌జైలుకు పంపించబడింది. మిగతా 19 మంది వ్యక్తులకు మొత్తం రూ.24,300/- జరిమానా విధించబడింది. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపిన కేసులో ఒకరికి రూ.1,000/- జరిమానా విధించారని వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కే. సుజాత తెలిపారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధికి ఏర్పాటు చేసినది పరకాల ఇందిరా మహిళా డైరీ





**కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ముఖ్య లక్ష్యం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా (పరకాల) జై భీమ్ న్యూస్**

నిజాయితీ, నిబద్ధత,మన పెట్టుబడి ద్వారా పరకాల ఇందిరా మహిళ పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ ఏర్పాటు చేయబోతున్నాం. మంగళవారం పరకాల పట్టణం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు పరకాల ఇందిరా మహిళా డైరీ దామెర ఆత్మకూరు నడికుడా, పరకాల మండలాల గ్రామస్థాయి, ప్రాదేశిక స్థాయి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలకు అవగాహన మరియు సన్నాహక సమావేశంలో ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... డైరీ ఆవశ్యకత, నిర్మాణం యజమాని బాధ్యతలు పాల ఉత్పత్తి,పాల మార్కెటింగ్ పై అవగాహన కల్పించడమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రాథమిక సొసైటీలోనా మీకు ఈ కింది డైరీ పట్ల అవగాహన ఉండాలని తెలిపారు. ఈ డైరీ ఏర్పాటుకు రాష్ట్ర, యంత్రాంగ కృషి ఎంతో ఉందన్నారు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన ఆడబిడ్డల రుణం తీర్చుకునేందుకు ఈ డైరీ ఏర్పాటు చేస్తున్నామన్నారు.ప్రభుత్వ సహకారంతో అధికారుల కృషితో, రాజకీయాలకు అతీతంగా పరకాల డైరీనీ అభివృద్ధి చేసుకుందాం అని,ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడాలంటే పాడి పరిశ్రమలు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఇది కేవలం ఒక ఆర్థికపరమైన వ్యాపారం మాత్రమే కాదు, ప్రజల జీవితాల్లో వెలుగు నింపే మహా యజ్ఞం అని, ఈ యజ్ఞంలో పరకాల నియోజకవర్గం ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.సమాజానికి ఆరోగ్యపరమైన జీవితాన్ని అందించడమే పరకాల ఇందిరా మహిళా డైరీ ఒక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హైదరాబాద్ లో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ఎదుట నూతన మల్టీ మోడల్ ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణం నిర్మాణానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ బస్టాండ్ నిర్మాణం ద్వారా ప్రయాణీకులకు విశేష ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయపడ్డారు. భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటు, భూపాలపల్లిని హసన్‌పర్తి రోడ్ లేదా భూపాలపల్లి జిల్లాకు దగ్గరగా ఉన్న ఉప్పల్, కమలాపూర్ రైల్వే స్టేషన్‌లకు అనుసంధానించే కొత్త రైల్వే లైన్ నిర్మాణంతో ప్రజా ప్రయోజనంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని మరోసారి రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావాలని సీఎం గారిని కోరారు. అలాగే నష్కల్ నుండి హసన్‌పర్తి, చింతల్‌పల్లి నుండి నష్కల్ వరకు రెండు కొత్త రైల్వే బైపాస్ లైన్లను ప్రతిపాదించారని, ప్రతిపాదిత అలైన్‌మెంట్‌లు వరంగల్ మాస్టర్ ప్లాన్ 2041కి విరుద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వం గానీ కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) గానీ స్థానిక ప్రతినిధులను సంప్రదించకుండానే తయారు చేయబడ్డాయని ఎంపీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రతిపాదనలను పునఃపరిశీలించడం ద్వారా ఓఆర్ఆర్ ను ఆనుకుని రైల్వే మౌలిక సదుపాయాలను ప్లాన్ చేయాలని, అప్పుడు రైతుల సమస్య తీరుతుందని, ట్రాఫిక్ సమస్య ఉండదని, వరంగల్ నగర ప్రణాళికతో పాటు అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ అంశంపై కూడా గతంలో కేంద్ర రైల్వే మంత్రిని కలసి వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. రైల్వే అలైన్మెంట్ మార్పు విషయం వెంటనే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ సీఎంకి విజ్ఞప్తి చేసారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని ఎంతో గొప్ప చారిత్రాత్మక దేవాలయాలైన శ్రీ భద్రకాళి ఆలయం, వేయి స్తంభాల ఆలయం తో పాటు చిల్పూర్ శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయం యొక్క సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకం సహకరించాలని, కేంద్ర ప్రభుత్వంతో వీలైనంత త్వరగా ఆలయాల అభివృద్ధిపై చర్చించి, అవసరమైన నిధులను త్వరగా మంజూరు చేసే విధంగా చూడాలని కోరారు. వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చారిత్రాత్మకమైన దేవాలయాలను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని, అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కోటగుల్లు (ఘణపూర్ దేవాలయాన్ని), నాపాక, రెడ్డి గుడి దేవాలయాల పునరుద్ధరణను వేగవంతం చేయాలని సీఎంని కోరారు. ఈ మేరకు సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రానికి వినతిపత్రం అందజేస్తామని తెలియజేసారు.

## ఆర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారా?

ఆర్థరైటిస్ సమస్య వయసుతో సంబంధం లేకుండా అందర్నీ వేధిస్తుంది. ఇది ఒక కీళ్ల సమస్య. ప్రస్తుతం ఈ వ్యాధి అన్ని వయసుల వారిని వేధిస్తోంది. అయితే ఈ సమస్య నుంచి బయటపడాలి అంటే ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. ఆలస్యం చేయకుండా ఆర్థరైటిస్ పేషెంట్లు తమ ఆహారంలో ఏయే విషయాలను నివారించాలో తెలుసుకుందాం. తీపి పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు మరింత పెరుగుతాయి .తరచుగా కీళ్ల నొప్పులతో బాధపడుతుంటే అధిక చక్కెర కంటెంట్ ఉన్న ఆహారాన్ని తినకూడదు. చాక్లెట్, మిఠాయి,తియ్యటి పానీయాలకు దూరంగా ఉండాలి. జంక్ ఫుడ్స్ ఆరోగ్యానికి చాలా హానికరం.శుద్ధి చేసిన ఆహార ధాన్యాలు జంక్ ఫుడ్స్ లో వినియోగిస్తారు. ఇది కీళ్ళనొప్పుల నొప్పి మరియు వాపును మరింత పెంచుతుంది. కీళ్లనొప్పులు ఉన్న రోగులు అలాంటి ఆహారాన్ని తినకుండా ఉండాలి.ఎక్కువ ఆల్కహాల్ తాగడం వల్ల అనేక తీవ్రమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఇది కాకుండా క్రమం తప్పకుండా ఆల్కహాల్ తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ నొప్పి కూడా పెరుగుతుంది. ఇప్పటికే కీళ్లనొప్పులు ఉన్నవారికి, మద్యం సేవించడం వల్ల పరిస్థితి మరింత దిగజారుతుంది.ఏదైనా అతిగా తింటే ఆరోగ్యానికి హాని కలుగుతుంది. అలాంటప్పుడు ఉప్పు పరిమాణాన్ని కూడా తగ్గించాలి. ఆర్థరైటిస్ రోగులు ఆహారంలో ఉప్పును తక్కువ మోతాదులో చేర్చుకోవాలి.

# ప్రమాదల నివారణకు రోడ్ల పై గుంతలు, మరియు పిచ్చి మొక్కలను తొలగించిన పోలీసులు



**మహబూబాబాద్, జై భీమ్ న్యూస్**

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఉన్న ప్రధాన రహదారుల్లో ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చి, రోడ్డు ఇరువైపులా పెరిగి అడ్డుగా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించిదం జరిగింది. జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారడం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం రంగంలోకి దిగి గుంతలు పుడ్చే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సరవయ్య ఎస్. ఐ నరేష్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ప్రజలను పట్టి పీడిస్తున్న భూ హారతి

**లంచం కోసం రెవెన్యూ అధికారుల వేధింపులకు భార్యా పిల్లలతో సహా ఆటోడ్రైవర్ ఆత్మహత్యాయత్నం**

**మహబూబ్ నగర్ జిల్లా జై భీమ్ న్యూస్**



రెవెన్యూ అధికారుల లంచాల వలయంలో చిక్కుకొని ఒక ఆటో డ్రైవర్ తన భార్య, ముగ్గురు కుమార్తెలతో కలిసి ప్రాణత్యాగానికి యత్నించిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. స్థానికుల వివరాలలోకి వెళితే.. బస్వాయి పల్లికి చెందిన ఆటో డ్రైవర్ శంకర్, తన తాత పేరిట ఉన్న 1.28 ఎకరాల ఇనాం భూమిని తన పేరిట మార్చుకునేందుకు దేవరకద్ర తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. దరఖాస్తు ఆర్డీఓ కార్యాలయానికి ఆన్‌లైన్‌లో వెళ్ళినప్పటికీ, స్థానిక సిబ్బంది "ఆఫ్‌లైన్‌లో రాలేదు" అంటూ తిరస్కరించినట్లు తెలుస్తోంది.

**లంచం డిమాండ్ ఆరోపణ..**

ఆర్ఐ సాహత్ రూ.15,000 లంచం ఇవ్వాలని ఒత్తిడి చేశారని బాధితుడు శంకర్ ఆరోపించాడు. "నా దగ్గర అంత డబ్బు లేదు" అని చెప్పగా, అతని వద్దనున్న రూ.5,000 ఇచ్చినట్లు చెబుతున్నాడు. మిగతా మొత్తం ఇవ్వకపోతే "దస్త్రం ముందుకు కదలదు" అంటూ రెవెన్యూ సిబ్బంది వేధించారని శంకర్ వాపోయాడు.

**మానసిక ఒత్తిడితో ఆత్మహత్యాయత్నం..**

ఈ వేధింపులకు మనస్తాపానికి గురైన శంకర్, తన భార్య జ్యోతి, ముగ్గురు కుమార్తెలతో కలిసి ఆటోపై పెట్రోలు పోసి నిప్పంటించుకునేందుకు ప్రయత్నించాడు. ఈ ప్రక్రియలో ఆటోలో మంటలు చెలరేగగా శంకర్ చేతులు గాయపడ్డాయి. అదృష్టవశాత్తూ స్థానికులు అడ్డుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. ప్రజల్లో ఆగ్రహం ఈ ఘటనపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, రెవెన్యూ శాఖలో కొనసాగుతున్న లంచాల వ్యవహారంపై విచారణ జరపాలి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# డోలిలో మోసుకెళ్తుండగానే నడిరోడ్డుపైనే ప్రసవం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అంబులెన్స్ మార్గం లేకపోవడంతో గర్భిణీ కష్టాలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జై భీమ్ న్యూస్**



అంబులెన్స్ చేరుకోలేని లోతట్టు గ్రామాల సమస్య మరోసారి బయటపడింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం బట్టిగూడెం గ్రామానికి చెందిన రవ్వ భీమే అనే గర్భిణీ, డోలిలో మోసుకెళ్తుండగానే నడిరోడ్డుపైనే బిడ్డకు జన్మనిచ్చిన ఘటన కలకలం రేపింది.

**ఘటన వివరాలు..**

పురిటి నొప్పులు రావడంతో భీమేను కుటుంబ సభ్యులు డోలిలో 6 కిలోమీటర్ల దూరం బుదర వరకు మోసుకెళ్లారు. అంబులెన్స్ చేరే పరిస్థితి లేకపోవడంతో మధ్యలోనే నొప్పులు ఎక్కువై, నడిరోడ్డుపైనే ప్రసవం జరిగింది. ఆ తర్వాత ఆటోలో తరలిస్తుండగా మార్గమధ్యంలో అంబులెన్స్ వచ్చి భీమేను సత్యనారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రికి చేర్చారు.

**తల్లి, శిశువు సురక్షితం..**

వైద్యులు పరీక్షలు నిర్వహించి తల్లి, శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు అని తెలిపారు.

**గ్రామస్తుల ఆవేదన..**

అంబులెన్స్ చేరే రోడ్డు సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి అని డిమాండ్ చేస్తున్నారు.

జై భీమ్
POWER OF PEOPLE

# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికపై బీ.ఆర్.ఎస్ సన్నాహక సమావేశం




**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

కే.టీ.ఆర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హాజరైన పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్న కే.టీ.ఆర్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలింది. జూబ్లీహిల్స్ నుంచి బీ.ఆర్.ఎస్ విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కే.టీ.ఆర్ పిలుపు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని అన్న కే.టీ.ఆర్. బీఆర్ఎస్ పార్టీ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఘన విజయం సాధిస్తుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్ అన్నారు. గత 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌ను తెలంగాణ ఆర్థిక ఇంజిన్‌గా మార్చిన గత పదేళ్ల తమ ప్రభుత్వ పాలనకు భిన్నంగా, కాంగ్రెస్ పార్టీ విధానాలు నగరాన్ని పూర్తిగా కుప్పకూల్చేలా ఉన్నాయని, ఈ విషయాన్ని నగర ప్రజలు గమనిస్తున్నారని కే.టీ.ఆర్ అన్నారు. హైదరాబాద్ అభివృద్ధి కొనసాగాలంటే భారత రాష్ట్ర సమితి మళ్లీ అధికారంలోకి రావాల్సిందేనని ప్రజలు భావిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా రేవంత్ రెడ్డి సృష్టించిన భయం కారణంగా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిందని, అన్ని రంగాలపై కాంగ్రెస్ అసమర్థ విధానాల ప్రతికూల ప్రభావం తీవ్రంగా ఉందని కే.టీ.ఆర్ గుర్తు చేశారు. సమాజంలోని అన్ని వర్గాలు కాంగ్రెస్ అసమర్థ విధానాల వల్ల నష్టపోయాయని ఆయన అన్నారు. ఈ రోజు హైదరాబాద్‌లో జరిగిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ సమావేశానికి.కే.టీ.ఆర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉప ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ సీనియర్ నేతలు కే.టీ.ఆర్.తో చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పార్టీ నేతలంతా కలిసికట్టుగా పనిచేసి, జూబ్లీహిల్స్ నుంచి భారత రాష్ట్ర సమితి విజయయాత్రను తిరిగి ప్రారంభించాలని కే.టీ.ఆర్ పిలుపునిచ్చారు.

## శ్రీ భద్రకాళీ దేవస్థానంలో హుండీ లెక్కింపు

**రూ. 61.58 లక్షలు ఆదాయం**

**కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ రామల సునీత**




**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో హుండీలు విప్పి లెక్కింపు నిర్వహించగా, ?61,58,999 (అరవై ఒక్క లక్ష యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది) ఆదాయం సమకూరినట్లు వెల్లడైంది. ఈ మొత్తం యూనియన్ బ్యాంక్, కె.ఎం.సి బ్రాంచ్‌లో జమచేయబడింది. హుండీలో విదేశీ కరెన్సీ 316 యూఎస్ డి, 15 యూఏఈ దైర్హామ్స్ 70 కెనడా డాలర్స్, 5 ఆస్ట్రేలియా డాలర్స్, 10 యూకే పౌండ్స్, 100 ఒమాన్ సెంట్రల్ బ్యాంకు నోట్స్ లభించాయి. హుండీలో వెళ్ళిన మిశ్రమ బంగారం, వెండి తిరిగి హుండీలో నిల్వ చేయబడింది. పర్యవేక్షకులు మరియు కార్యక్రమంలో పాల్గొన్న వారు శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం కురవి కార్యనిర్వహణాధికారి సత్యనారాయణ, దేవాలయ చైర్మన్ డా. బి. శివసుబ్రహ్మణ్యమ్, ధర్మకర్తలు టి. వీరన్న, కటకం రాములు, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, సభ్యులు 160 మంది, దేవాలయ సిబ్బంది. %యాని%ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు, లక్ష్మి శ్రీనివాస్, సేవా సమితి అధ్యక్షులు జి. కృష్ణారెడ్డి, జి. నవీన్, కార్యనిర్వహణాధికారి, సహాయ కమీషనర్ రామల సునీత. ఈ కార్యక్రమం దేవాలయ నిర్వహణలో పారదర్శకత మరియు భక్తుల విరాళాల సమీకరణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పినట్లు పేర్కొన్నారు.

## అంధులైన విద్యార్థి విద్యార్థులతో మమేకమైన ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

అంధులైన విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంగీత వాయిద్య పరికరాలను అందించారు. కరీంనగర్ జిల్లాలో సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంధ విద్యార్థులకు జిల్లా యంత్రాంగం సంగీతంలో శిక్షణ అందించారు. అంధ విద్యార్థులు జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి ని కలుసుకోగా, ఈ సందర్భంగా సంగీత వాయిద్య పరికరాలను అందించారు. విద్యార్థులు పాడిన పాటల సీడీని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. విద్యార్థులు ముఖ్యమంత్రి ఎదుట పాట పాడి వినిపించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ , జీ.హెచ్.ఎం.సీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవ సభ కరపత్రం ఆవిష్కరణ

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**



జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఈ రోజు అంబేద్కర్ యువజన సంఘం 49వ వార్షికోత్సవ సభ విజయవంతం కావాలని కోరుతూ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కరపత్రాన్ని ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ యువజన సంఘం ఎన్నో దశాబ్దాలుగా సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాటాలు కొనసాగిస్తోందని పేర్కొన్నారు. 49వ వార్షికోత్సవ సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. యువతలో అంబేద్కర్ ఆలోచనలు, స్ఫూర్తిని వ్యాప్తి చేయడమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, భక్తులు మరియు యువకులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్పై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్




**జై భీమ్ న్యూస్ వరంగల్**

హన్మకొండ సుబేదారి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సైబర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రధాన అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సీపీ సర్ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్‌మెంట్ మోసాలు, సైబర్ బానిసత్వం వంటి సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అప్రమత్తతతో ఉండి ఇలాంటి మోసాలకు బలికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 600 మంది విద్యార్థులు, ఎన్.సీ.సీ కేడెట్లు హాజరయ్యారు.

సీతాఫలం తింటున్నారా?

## ఈ విషయాలు తెలుసుకోవాలి

సీతాఫలం. ఈ పండ్లలో విటమిన్లు, లవణాలు అధికంగా ఉంటాయి. సీతాఫలం మీగడలాంటి గుజ్జుతో, ప్రత్యేక రుచితో నోరూరిస్తుంది. ఎన్నో పోషక విలువలను శరీరానికి అందించే సీతాఫలం గురించి తెలుసుకుందాము. సీతాఫలంలో కొవ్వు ఏ మాత్రం ఉండదు. ఒక్కో సీతాఫలంలో 200 క్యాలరీల వరకు శక్తి ఉంటుంది. నీరసంగా ఉన్నప్పుడు ఈ పండ్లను తిన్నట్లయితే శరీరానికి కావాల్సినంత గ్లూకోజ్ లభిస్తుంది.ఈ పండు తింటుంటే కండరాలు బలోపేతమై బలహీనత, సాధారణ అలసటను దూరం చేస్తుంది. వాంతులు, తలనొప్పికి విరుగుడుగా పనిచేస్తుంది. చర్మ వ్యాధులకు మంచి మందుగా ఉపయోగపడుతుంది. సీతాఫలం ప్రతిరోజూ తింటుంటే జుట్టు నల్లగా ఆరోగ్యంగా మెరుస్తుంది, కుదుళ్లకు దృఢత్వానిస్తుంది.పేగుల్లో వుండే హెల్మింత్స్ అనే నులిపురుగుల నివారణలో సీతాఫలం ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఈ పండు గుజ్జు అల్సర్లపై చక్కటి మందులాగా పనిచేసి ఉపశమనాన్నిస్తుంది.త్రిదోష నివారిణిగా శరీరంలో వుండే వాత, పిత్త కఫ దోషాన్ని తగ్గించడంలో ప్యూరిఫైర్‌గా పనిచేస్తుంది. ఆస్తమా ఉన్నవారు మాత్రం ఈ సీతాఫలంను తీసుకోకూడదు. మధుమేహం ఉన్నవారు తినకూడదు. ఎక్కువగా పండిన పండును తింటే గ్లూకోజ్ శాతం ఎక్కువగా ఉండి, చక్కెర వ్యాధిగ్రస్తులకు హాని చేస్తుంది. లివర్ వ్యాధితో, మూత్రపిండాల వ్యాధితో బాధపడేవారు సైతం ఈ సీతాఫలానికి దూరంగా ఉండాలి.

## పింగిళి కళాశాలలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం!! ప్రొఫెసర్ బి. చంద్రమౌళి

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పింగిళి కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం మరియు విద్యార్థులకు పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలిగించే ఉత్పత్తుల వాడకం తగ్గించుకోవాలని పర్యావరణహిత ఉత్పత్తుల దిశగా నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలని విద్యార్థినులు అందరూ ఆ దిశగా పరిశోధనలు చేయాలని పిలుపునిచ్చారు. రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ అరుణ ఓజోన్ పొర ఉపయోగము, ఓజోన్ పొర క్షీణతకు కారణమవుతున్న రసాయనాల గురించి, ఓజోన్ పొర క్షీణత వలన హానికరమైన యూవీ కిరణాల ప్రభావం మొదలైనవి క్షుణ్ణంగా వివరించారు. అనంతరం విద్యార్థినులు పోస్టర్ ప్రెజెంటేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, రసాయన శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ప్రశాంతి, ఉదయశ్రీ,జ్యోతి విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టుదలతో కృషి చేసి విజయం సాధించాలి

**రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. విజయ్ కుమార్**




**జై భీమ్ న్యూస్ హన్మకొండ**

పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాల (అటానమస్) హనుమకొండ ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ స్పెషల్ క్యాంప్ లో భాగంగా నాలుగవ రోజు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఉదయం ఉనికిచర్ల గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం ప్రత్యేక ఉపన్యాసంలో భాగంగా రిటైర్డ్ ప్రిన్సిపల్ డా. ఏ. విజయ్ కుమార్ కెరీర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై ఉపన్యసిస్తూ, ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని, పట్టుదలతో కృషిచేసి విజయం సాధించాలని, జీవితంలో సానుకూల దృక్పథంతో ముందుకెళ్లాలని, యువతకున్న ఎన్నో ఉపాధి, ఉద్యోగ అవకాశాల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం అధికారి ఈ. కవిత, రామా రత్నమాల, డా.వి మమత, డా.యం.అరుణ, డాపి. అరుణ, డా.బి.మాధవి, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి కృత్యమేల ను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్య శారదా





**జై భీమ్ న్యూస్ వరంగల్**

జిల్లాస్థాయి కృత్యమేల ప్రభుత్వ ఉన్నత పాఠశాల శంభునిపేట ఆవరణలో మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సందర్శించి 13 మండల స్థాయిలో ఎంపిక కాబడి జిల్లా స్థాయికి వచ్చినటువంటి 130 టి.ఎల్.ఎం లను పరిశీలించి తెలుసుకోవడం జరిగింది. ఒక్కొక్క టి.ఎల్.ఎం పాఠశాల స్థాయిలో ఏ విధంగా విద్యార్థులకు అమలు పరుస్తారో వాటి ద్వారా పిల్లల సామర్థ్యాలను ఏ విధంగా అభివృద్ధి పరుస్తారో ఉపాధ్యాయులతో చర్చించి సంతృప్తిని వ్యక్తపరచడం జరిగింది. అదేవిధంగా ఈ కృత్యాలను పాఠశాల స్థాయిలో అమలుపరిచి ప్రతి విద్యార్థి చదవడం, రాయడంలో ముందంజలో ఉండేటట్టు కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి సుజన్ తేజ సంయుక్తంగా మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో అభ్యసన బోధనలో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి విద్యార్థులలో సబ్జెక్టు కు సంబంధించిన సామర్థ్యాలను అలాగే అభ్యసన ఫలితాలు రాబట్టే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని అన్నారు. ఈరోజు ప్రదర్శించిన కృత్యాల ద్వారా పిల్లలలో సామర్థ్యాలను సాధించడానికి సులువుగా ఉపయోగపడతాయని కావున వీటిని తరగతి బోధనలో ఉపయోగించుకోవాలని సూచించారు. జిల్లాస్థాయి కృత్యమేళాలో 130 అంశాలు ప్రదర్శించగా అందులో నుండి ఎనిమిదింటిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగ్యలక్ష్మి జిపిఎస్ కరీమాబాద్, ఎం. స్వాతి ఎం.పీ.పీ.ఎస్ రాయపర్తి, డి ఉమా కుమారి జి.పి.ఎస్ కరిమాబాద్, ఎస్.భావన యు.పి.ఎస్ పల్లార్ గూడ, సిహెచ్ రామకృష్ణ పిఎస్ స్వామి రావు పల్లి, ఎన్.రత్న సింధు యు.పి.ఎస్ బాపూ నగర్, ఏ మౌనిక పిఎస్ మైలారం, సయ్యద్ అష్రఫ్ హుస్సేన్ వీరిని సర్టిఫికెట్, మెమెంటో తో గౌరవ డి.ఈ.ఓ, ఏ.ఎమ్.ఓ, సత్కరించి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎల్.ఎం కన్వీనర్ కొర్ర సారయ్య , డి.సీ.బీ కార్యదర్శి గారే కృష్ణమూర్తి, కిలా వరంగల్ ఎం.ఈ.ఓ ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, జ్యోతి, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు చక్రవర్తుల శ్రీనివాస్, బండారు రమేష్, కృష్ణారెడ్డి, ఏ.వి.ఆర్ చార్యులు, డాక్టర్ బొమ్మెర కుమారస్వామి, తాబేలు శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి కృత్యమేల - పాఠశాలల్లో టిఎల్ఎం వినియోగం ప్రదర్శన





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లాలోని గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, శంభునిపేట ఆవరణలో జిల్లాస్థాయి కృత్యమేల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి ఈ కార్యక్రమాన్ని సందర్శించి, 13 మండల స్థాయిలో ఎంపిక కాబడి జిల్లా స్థాయికి వచ్చిన 130 టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ (టిఎల్ఎంస్)ను పరిశీలించారు.

**కార్యక్రమంలో ప్రత్యేక దృష్టి..**

కలెక్టర్ ఒక్కొక్క టిఎల్ఎంని పరిశీలించి, పాఠశాల స్థాయిలో విద్యార్థులకు ఎలా ఉపయోగపడతుందో, పిల్లల సామర్థ్యాన్ని అభివృద్ధి చేయడంలో ఉపాధ్యాయులు ఏ విధంగా వినియోగిస్తున్నారు అనే అంశాలను ఉపాధ్యాయులతో చర్చించారు. ప్రతి విద్యార్థి చదవడం, రాయడంలో ముందంజలో ఉండేలా కృషి చేయాలనునూ సూచించారు.జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, అకాడమిక్ మోనిటరింగ్ అధికారి యు. సుజన్ తేజ మాట్లాడుతూ.. పాఠశాలల్లో టిఎల్ఎం ఉపయోగించి విద్యార్థుల సబ్జెక్టు సామర్థ్యాలను మెరుగుపరచాలి. అభ్యసన ఫలితాలను సాధించడానికి క్లాస్ రూమ్ బోధనలో టిఎల్ఎంని అమలు చేయాలని తెలిపారు. 130 అంశాల ప్రదర్శనలో నుండి 8 టిఎల్ఎంలను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్టిఫికెట్ మరియు మెమెంటోతో డిఈఓ, ఏఎమ్ఓ చేతుల వద్ద సత్కరించబడ్డారు.

**ఎంపికైన ఉత్తమ ప్రతిభలు..**

భాగ్యలక్ష్మి, జిపిఎస్ కరీమాబాద్, ఎం. స్వాతి, ఎంపీపీ ఎస్ రాయపర్తి, డి. ఉమా కుమారి, జిపిఎస్ కరీమాబాద్, ఎస్. భావన, యుపిఎస్ పల్లార్ గూడ, సిహెచ్. రామకృష్ణ, పిఎస్ స్వామి రావు పల్లి, ఎన్. రత్న సింధు, యుపిఎస్ బాపూనగర్, ఏ. మౌనిక, పిఎస్ మైలారం, సయ్యద్ అష్రఫ్ హుస్సేన్, టిఎల్ఎమ్ కన్వీనర్ కొర్ర సారయ్య, డిసీబీ కార్యదర్శి గారే కృష్ణమూర్తి, ఖిలా వరంగల్ ఎంఈఓ ప్రసాద్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదాబాయి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాపమ్మ, జ్యోతి, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, వెంకటేశ్వరరావు, స్టేట్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు చక్రవర్తుల శ్రీనివాస్, బండారు రమేష్, కృష్ణారెడ్డి, ఏవిఆర్ చార్యులు, డాక్టర్ బొమ్మెర కుమారస్వామి, తాబేలు శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో టిఎల్ఎం వినియోగాన్ని ప్రోత్సహించడం, పిల్లల సామర్థ్యాన్ని పెంపొందించడం, రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభను ప్రదర్శించడం వంటి లక్ష్యాలు సాధించబడ్డాయి.

## బీఆర్ ఎస్వీ నాయకుల అరెస్ట్

**గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలి**

**హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

గ్రూప్-1 అభ్యర్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అన్ని విద్యార్థి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొనడానికి వచ్చిన బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్వీ నాయకులు తుంగ బాలు, కడారి స్వామి యాదవ్, చాటరి దశరథ్, జంగయ్య, శ్రీను నాయక్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్, నాగారం ప్రశాంత్, అవినాష్, బొల్లు నాగరాజు, కట్ట శ్రీను, కొల్లూరు సాయి గౌడ్, నల్గొండ అంజి లను అరెస్టు చేసి అబిడ్స్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ?ఈ సందర్భంగా గెల్లు శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. "గ్రూప్-1 అభ్యర్థుల కోసం శాంతియుతంగా, అనుమతితో సమావేశం నిర్వహించుకునే హక్కును కూడా సీఎం రేవంత్ రెడ్డి కాలరాస్తున్నారు. ఇది ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం" అని మండిపడ్డారు.





# ప్రస్తుత వర్షాకాలంలో విషజ్వరాల ఉధృతి

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామ్ భార్గవ్ సూచనలు**

**హన్మకొండ జిల్లా(హాసన్ పర్తి) జై భీమ్ న్యూస్**



హాసన్ పర్తి మండలంలో వర్షాకాలం కారణంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్, మలేరియా, చికున్ గున్యా వంటి విషజ్వరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామ్ భార్గవ్ ప్రత్యేకంగా ప్రజలకు, అధికారులకు సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఇచ్చిన సూచనలు రామ్ భార్గవ్ మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల నిల్వ నీరు ఉండకుండా శుభ్రం చేయాలి. దోమల వృద్ధికి అనువైన వాతావరణాన్ని తొలగించాలి. తాగునీటిని తప్పనిసరిగా మరిగించి వాడుకోవాలి. జ్వరం, వాంతులు, శరీర నొప్పులు, కళ్ళ వెనుక నొప్పి వంటి లక్షణాలు కనబడితే ఆలస్యం చేయకుండా సమీప ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలి. డెంగ్యూ నివారణకు ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలి. దోమల వలలు, రిపెలెంట్ క్రీమ్‌లు తప్పనిసరిగా వాడాలి. అధికారులకు మండల వైద్యాధికారి సూచనల మేరకు ప్రతి గ్రామ, వార్డు స్థాయి ఆరోగ్య సిబ్బందిని ప్రత్యేక బృందాలుగా విభజించారు. ఇళ్ల వద్ద, కాలనీలలో హౌస్ టు హౌస్ విజిట్ చేసి నిల్వ నీరు, దోమల వృద్ధి పరిస్థితులను పరిశీలించాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో హెల్త్ చెకప్ క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. స్థానిక సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ కమిటీలు కూడా ప్రజల్లో అవగాహన కల్పించడానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు.

**వాస్తవ దృశ్యాలు..**

జిల్లాలోని కొన్ని కాలనీలలో గుంటల్లో నిల్వ నీరు, డ్రైనేజీల్లో మలినాలు గూడుకట్టడం వల్ల దోమల పెరుగుదల అధికమైందని వైద్య శాఖ గమనించింది. ఇప్పటికే కొన్ని మండలాల్లో డెంగ్యూ కేసులు నమోదు కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఆరోగ్య సిబ్బంది డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమాలు, ప్రచార ర్యాలీలు, పోస్టర్లు, పాంప్లెట్లు ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు.

**హెల్ప్‌లైన్ నంబర్లు..**

అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు 108 అంబులెన్స్ సర్వీస్, 104 హెల్త్ లైన్ నంబర్లకు సంప్రదించవచ్చని రామ్ భార్గవ్ తెలిపారు. ప్రజల ప్రాణ భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత పాటిస్తేనే విష జ్వరాల నుంచి రక్షణ పొందవచ్చు అని మండల వైద్య ఆరోగ్యశాఖ అధికారి రామ్ భార్గవ్ విజ్ఞప్తి చేశారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పత్తి పంటను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





**జై భీమ్ న్యూస్ వరంగల్**

మంగళవారం కలెక్టరేట్‌లో పత్తి కొనుగోలుపై సంబంధిత అధికారులు, ట్రేడర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తికి క్వింటాల్కు కనీస మద్దతు ధర రూ.8,110.గా నిర్ణయించినట్లు తెలిపారు.ఈ ఖరీఫ్ జిల్లాలో లక్షా 81 వేల 547 ఎకరాల్లో పత్తి సాగైందని,11,85,470 క్వింటాళ్ల దిగుబడి అంచనా వేశామని తెలిపారు.జిల్లాలోని 4 ఏ.ఎం. సి ల లోని 27 జిన్నింగ్ మిల్లుల వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతువేదికల్లో పత్తి కొనుగోలుపై రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రమాణికమని, రైతులందరు తమ బ్యాంక్‌ఖాతాలను ఆధార్‌తో అనుసంధానం, కాపాస్ కిసాన్ ఆప్ లో నమోదు చేసుకునే విధంగా వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, జిల్లా వ్యవసాయాధికారి అనురాధ, జిల్లా తూనికలు కొలతల అధికారి మనోహర్, సీ.సీ.ఏ, విద్యుత్, రవాణా, పోలీస్ అధికారులు, ట్రేడర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ ఏడీఈ అక్రమాస్తులు

తెలంగాణలో మరో అవినీతి అధికారి భాగోతం వెలుగులోకి వచ్చింది. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారన్న ఆరోపణలతో టీజీఎస్పీడీసీఎల్ అధికారి ఇంట్లో సోదాలు నిర్వహించగా భారీగా అక్రమాస్తులు బయటపడ్డాయి. ఏకంగా రూ. 2 కోట్లకు పైగా నగదును చూసి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులే ఆశ్చర్యపోయారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంబాగ్ డివిజన్‌లో అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ (ఏడీఈ)గా పనిచేస్తున్న అంబేద్కర్ అక్రమ మార్గాల్లో భారీగా ఆస్తులు సంపాదించారని ఏసీబీకి సమాచారం అందింది. దీంతో మంగళవారం ఉదయం ఆయనతో పాటు ఆయన బంధువులకు చెందిన మొత్తం 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 2.18 కోట్ల నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నగదుతో పాటు భారీగా స్థిరాస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. హైదరాబాద్‌లోని ఖరీదైన ప్రాంతాల్లో ఒక ఇల్లు, జీ5 భవనం, రెండు ప్లాట్లు, 1000 గజాల వ్యవసాయ భూమి ఉన్నట్లు తేలింది. సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 'అమ్థార్ కెమికల్స్' అనే రసాయన పరిశ్రమను కూడా గుర్తించారు. వీటితో పాటు బంగారు ఆభరణాలు, రెండు కార్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఏసీబీ వర్గాలు తెలిపాయి. అంబేద్కర్ మీద ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

జై భీమ్ POWER OF PEOPLE

# గర్భిణులు కాఫీ తాగొచ్చా?

గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల



పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?

ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం



తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిఫుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు

చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ



చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది

మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది.

మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి



సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

# పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు


మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి



ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

# పళ్ళు తోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్ధానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.

